# ప్రతి పేదోడు సన్న బియ్యం తో కడుపు నిండా తినాలనేదే ప్రభుత్వ లక్ష్యం

**తెలంగాణ వీణ,చేగుంట**

చేగుంట మండలం చిన్న శివనూర్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సన్న బియ్యం పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ వారు మాట్లాడుతూ ప్రతి పేద వాళ్ళ సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తో అన్నం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత పథకంలో భాగంగా రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిదని వారు చెప్పడం జరిగింది. ప్రజా పంపిణీ వ్యవస్థలో సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఈ కార్యక్రమం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేమ్ఒద్దీన్ ఉపాధ్యక్షులు ప్రశాంత్ గ్రామ అధ్యక్షులు ప్రతాప్ గౌడ్ ,నవీన్, సురేష్, బాబు దిలర్ కార్యకర్తలు లబ్ధిదారులకు పాల్గొన్నారు



## బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి సందర్భంగా స్థానిక చేగుంట పట్టణ కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్..

**తెలంగాణ వీణ, చేగుంట**

గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్...భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు...దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే గొప్ప దార్శనికుడు బాబూజీ అని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని, కార్మిక లోక పక్షపాతి బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు . శ్రీనివాస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు మండల యూత్ కాంగ్రెస్ మోహన్ నాయక్ సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు



# డా. బిఆర్. అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో. జయంతి వేడుకలు

**తెలంగాణ వీణ/తార్నాక:**

భారత మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్రామ్ 118వ జయంతి వేడుకలను శనివారం తార్నాక మున్సిఫల్ డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు ఆ మహనీయునికి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అణగారిని వర్గాల సంక్షేమానికి అలుపెరుగనీ కృషి చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. మహనీయుల ఆశయ సాధనలో దళిత బహుజనులంతా ఏకం కావాలనీ పిలుపునిచ్చారు. శాంతినగర్ చౌరస్తాలో ఉన్న డా. బాబు జగ్జీవన్రామ్, డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు శాంతినగర్ డా. బిఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పూలమాలతో ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు మహేందర్, ప్రధాన కార్యదర్శి గణేష్, ఏఆర్ యాదగిరి, సంతోష్, జె. శ్రీనివాస్, ఆర్ సురేందర్, కృష్ణకుమార్, శ్రీహరి, శంకర్ రమేష్, నాగరాజు తదితరులున్నారు.



# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అయిత పరంజ్యోతి

**తెలంగాణ వీణ, చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు, పెద్ద కుమారుని రామ్ చరణ్ తేజ్.జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అయిత పరంజ్యోతి , ఆయన మాట్లాడుతూ ఈ వేడుక మహానేత డాక్టర్, బాబుజగ్జీవన్ రామ్ 5-4-2025 నాడు జరగడం తాను ఏ జన్మ బంధము పుణ్యమో మహనీయుడి పుట్టినరోజు నాడే ఈ యొక్క పుట్టినరోజు వేడుక జరగడం సంతోషకరం అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, అయిత పరంజ్యోతి, అయిత రఘు రాములు, ఎర్ర యాదగిరి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, మేకల రవి, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు



# ఛాంపియన్‌షిప్‌లో భారత్ మూడవ స్థానం

## దాత కవితను కలిసిన టీమ్ హెడ్ దీరావత్ మహేశ్‌నాయక్

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 5 :**

పారా క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహించేందుకు అనునిత్యం ముందుండి నడిపిస్తున్న తెలంగాణ ముద్దుబిడ్డ కవితక్కను ఎన్నడు మరువబోమని పారా త్రోబాల్ భారత్ టీమ్ హెడ్ లింగాపూర్ తండాకు చెందిన దీరావత్ మహేశ్‌నాయక్ అన్నాడు. కాంబోడియాలో మార్చి 28 నుంచి 31 వరకు కాంబోడియాలో జరిగిన మొదటి పారా త్రోబాల్ ఏషియన్ ఛాంపియన్‌షిప్ పోటీలకు భారతదేశం జట్టు మూడవ స్థానంలో నిలిచిందన్నారు. తనలో ఉన్న క్రీడా స్ఫూర్తిని గుర్తించి ఆర్థికంగా ప్రోత్సహించి రూ.89 వేలతో కాంబోడియా వెళ్లెందుకు సహకరించడం వలన టోర్నీలో భారతదేశానికి నాయకత్వం వహించే అవకాశం లభించిందన్నారు. పారా పోటీలను ఎప్పుడు సహాయం కావాల్సి వచ్చిన ముందుండి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. కవితకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. భారత్‌కు ఇలాంటి మెడల్స్ ఇంకాఎన్నో తీసుకురావాలని కవిత కోరుతు అభినందించడం జరిగిందన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..

**తెలంగాణ వీణ/తార్నాక:**

సబ్బండ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బాస్కుల కొమురయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు గడ్డం అంజయ్య తదితరులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు




# బాబు జగజ్జివన్ జీవితం స్ఫూర్తి దాయకం....

## తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్

**తెలంగాణ వీణ / బోడుప్పల్**

భారత మాజీ ఉప ప్రధాని, బడుగు బలహీల వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రాం జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని తెలంగాణ తెలుగుదేశం పా ర్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె దశరథ్ అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా అంబర్ పేట భరత్ నగర్ లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కులు కోసం అలు పెరుగని పోరాట చేశారన్నా రు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోని ముందుకెళ్లా లని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో భరత్ నగర్ కమిటీ అధ్య క్షులు శ్యామ్ రావు, చైర్మన్ శ్రీహరి, నాయకులు నరహరి, ధనుంజయ్, శ్రీరాములు, ఎస్ కృష్ణ, భాను ప్రకా ష్, సత్యనారాయణ, భవాని శ్రీని వాస్, వివిధ పార్టీల నాయకులు పలువురు పాల్గొన్నారు.



## మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి వేడుకలు

**తెలంగాణ వీణ, చేగుంట**

లిబాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి సందర్భంగా చేగుంట పట్టణ కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామపంచాయతీ సిబ్బంది వివిధ పార్టీల నాయకులు అనంతరం వారు మాట్లాడుతూ,గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్.భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు...దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే గొప్ప దార్శనికుడు బాబూజీ అని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని, కార్మిక లోక పక్షపాతి బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. తన జీవితమంతా కూడా అంటరానితనం, అసమానతలకు వ్యతిరేకంగా రాజీ లేని పోరాటం చేశారని తెలిపారు... అదేవిధంగా చేగుంట గ్రామానికి చెందిన స్టాలిన్ నర్సింలు,కుమారుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి రోజే పుట్టడం తన అదృష్టమని వారి కుమారుని తో బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహం వద్ద కేక్ కట్ చేయడం సంతోషంగా ఉంది అని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో నరేష్, సంద్రు స్వామి, అయిత పరంజ్యోతి, వడ్ల నవీన్ కుమార్,ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి, బక్క సాయి బాబా, లీల రాములు, పుర్రె ఆగము, పట్నం తానేష, అయిత రఘు రాములు, ఎర్ర యాదగిరి, స్టాలిన్ నర్సింలు,పొట్టి గణేష్ పొట్టి బాబు దశరథం భాస్కర్ కుర్ర లక్ష్మణ్ సూరత్ సింగ్ జర్నల్ సింగ్ మోహన్ నాయక్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు



# మల్లాపూర్ లో ఘనంగా బాబు జగజీవన్ రామ్ వేడుకలు

**తెలంగాణ వీణ/నాచారం:**

కుల రహీత సమాజం కోసం పాటు పడిన బడుగు బలహీన వర్గాల బంధవుడు, మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ 117జయంతి సందర్భంగా ఆ మహనీయుడి స్మృతి వేడుకలను మాల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తా వద్ద అరుంధతి సంక్షేమ సంఘం అధ్యక్షులు యెడల గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిట సభ్యులు, వెంకట్ ప్రసాద్,ఎల్లేష్,శివ మురళి, విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



